TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గొల్ల రమేష్

తెలుగు దినపత్రిక

తెలంగాణ- ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 20-7-2027 | వెల: రూ.1/-

## గాంధీభవన్‌కు రావొద్దు..

- ఎస్ఐఆర్‌పై రేవంత్ కఠిన ఆదేశాలు
- ఆగస్టు 3 వరకు క్షేత్రస్థాయిలోనే ఉండాలని నేతలకు సూచన

### ఉత్తమ 100 బీఎల్‌ఏలకు రాహుల్‌తో కలిపిస్తామని హామీ



**హైదరాబాద్,జూలై19**

ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోసారి పార్టీ నాయకత్వాన్ని అప్రమత్తం చేశారు. ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఓటర్ల హక్కులకు భంగం కలగకుండా ప్రతి నాయకుడు క్షేత్రస్థాయిలో ఉండి ప్రక్రియను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్‌పై నేడు నిర్వహించిన వర్చువల్ సమీక్షలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహే శ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమెల్సీలు, నియోజకవర్గ ఇన్‌చార్జిలు, ఎస్ఐఆర్ సమన్వయకర్తలు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ బాధ్యతలు అప్పగించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ ఇన్‌ఛార్జిలంతా తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాల వారీగా మంత్రులు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని, చివరి బాధ్యత వారిపైనే ఉంటుందని స్పష్టం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమన్వయ బాధ్యతలను మరింత సమర్థంగా నిర్వహించాలని సూచించారు. ఎస్ఐఆర్ గడువును ఆగస్టు 3 వరకు పొడిగించడాన్ని అవకాశంగా మలుచుకోవాలని రేవంత్‌రెడ్డి అన్నారు. సోమ వారం నుంచి 10 మంది ఇన్‌ఛార్జి మంత్రులు జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొంటూనే ఎంపీలు తమకు కేటాయించిన ప్రాంతాల్లో సమీక్షలు కొనసాగించాలని ఆదేశించారు. బాధ్యతలు నిర్వర్తించని ఎంఎల్‌పై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 489 ఎస్ఐఆర్ సమావేశాలు నిర్వహించినట్లు సీఎం తెలిపారు. వెనుకబడిన నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కొంతమంది నాయకులు హైదరాబాద్‌కే పరిమితమై పని చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.



## కరువుకు నీళ్లే పరిష్కారం.. విమర్శలు కాదు

- కేసీఆర్‌ను తిట్టిపోయటం కాదు
- గోదావరి జలాలను ఎత్తిపోస్తేనే పొలాలు తడుస్తాయి
- చిన్నకోడూరు రైతుల మహా పాదయాత్రకు సంఘీభావం

**సిద్ధిపేట, జూలై 19**

కేసీఆర్‌ను తిట్టిపోస్తే నీళ్లు రావని, గోదావరి జలాలను ఎత్తిపోస్తేనే రైతుల పొలా లు తడుస్తాయని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. సిద్ధిపేట జిల్లాలోని రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ రిజర్వాయర్లకు గోదావరి జలాలను ఎత్తిపో యాలని డిమాండ్ చేస్తూ చిన్నకోడూరు మండల రైతులు ఆదివారం నిర్వహించిన మహా పాదయాత్రకు ఆయన సంఘీభావం తెలిపారు. 15 కిలో మీటర్ల మేర సాగిన పాదయాత్రలో వేలాది మంది రైతులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో హరీశ్‌రావు మాట్లాడుతూ.. మహా పాదయాత్ర బీఆర్ఎస్ కార్యక్రమం కాదని.. రంగ నాయకసాగర్, అనంతగిరి రిజర్వాయర్ల ఆయకట్టు రైతులే స్వచ్ఛందంగా నిర్వహించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో నీటి కరువు, ఎరువుల కొరత, సంక్షేమ పథకాల అమలులో లోపాలు, అభివృద్ధి పనుల్లో జాప్యం జరుగుతుందని ఆరోపించారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను ఎత్తిపోసి రంగ నాయకసాగర్ సహా రిజర్వాయర్లను నింపడంతో రైతులకు రెండు పంటలకు నీరు అందిందన్నారు. రైతులు ఫోన్ చేస్తే కాలువ గేట్లు తెరిచి సాగునీరు విడుదల చేసిన పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. ప్రస్తుతం కాళేశ్వరం పంపులను ప్రారంభించకుండా గోదావరి జలాలను దిగువకు వదిలేస్తున్నారని మండిపడ్డారు. రైతులకు మేలు జరగాలంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజకీయ విమర్శలను పక్కనపెట్టి సాగునీటి సరఫరాపై దృష్టి సారించాలని కోరారు.



### పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధం

- జోర్డాన్‌పై ఇరాన్ క్షిపణుల దాడిలో ఇద్దరు అమెరికా సైనికులు మృతి
- యుద్ధం ప్రారంభమయ్యాక ఇప్పటి వరకు 16 మంది మృతి

**ఇంటర్నెట్ న్యూస్,జూలై19**

పశ్చిమాసియాలో అమెరికా, ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఘర్షణలు మరో మలుపు తిరిగాయి. జోర్డాన్ సరిహద్దుల్లో ఇరాన్ ప్రయోగించిన బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్ల దాడిని తిప్పికొట్టే క్రమంలో ఇద్దరు అమెరికా సైనికులు మరణించినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) అధికారికంగా ధ్రువీకరించింది.



### అమర్‌నాథ్ యాత్ర తాత్కాలికంగా నిలిపివేత

- పహల్గామ్, బల్తాల్ రెండు మార్గాల్లోనూ యాత్రకు బ్రేక్
- వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో వైష్ణోదేవి యాత్ర కూడా రద్దు

**ఇంటర్నెట్ న్యూస్,జూలై19**

జమ్మూకశ్మీర్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో, అమర్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు శ్రీ అమర్‌నాథ్‌జీ పుణ్యక్షేత్రం బోర్డు, స్థానిక యంత్రాంగం ప్రకటించాయి. యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ ముందుజాగ్రత్త చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు.

### అఖిలపక్ష సమావేశాన్ని బహిష్కరించిన విపక్షాలు

- ఎన్‌సీపీఐకి ఆహ్వానంపై అభ్యంతరం
- స్పీకర్ గుర్తింపు లేదన్న తృణమూల్
- వెబ్‌సైట్‌లో ఇంకా టీఎంసీ సభ్యులే



**న్యూఢిల్లీ,జూలై19,**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు నిర్వహించే అఖిలపక్ష సమావేశం వివాదంలో చిక్కుకుంది. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన రెబల్ ఎంపీలు ఏర్పాటు చేసిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎన్‌సీ పీఐ)కి ఆహ్వానం పంపడాన్ని నిరసిస్తూ ప్రతిపక్ష పార్టీలు సమావేశాన్ని బహిష్కరించాయి. గుర్తింపు లేని పార్టీని అఖిలపక్ష సమా వేశానికి ఎలా పిలిచారని ప్రశ్నించాయి. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సౌగత రాయ్ ఈ నిర్ణయంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

### ఓడలరేవు బీచ్‌లో విషాదం

- సముద్రంలో మునిగి ముగ్గురు యువకుల మృతి
- తొలుత ఇద్దరి మృతదేహాలు లభ్యం

**అమరావతి,జూలై19**

కోనసీమ జిల్లాలో ఆదివారం సాయంత్రం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. అల్లవరం మండలం ఓడలరేవు సముద్ర తీరంలో సరదాగా గడిపేందుకు వెళ్లిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు యువకులు అలల ఉధృతికి గల్లంతై ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో ఆ కుటుంబంలో తీరని శోకం మిగిలింది. వివరాల్లోకి వెళితే, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండలం మాచవరం గ్రామానికి చెందిన తొమ్మిది మంది కుటుంబ సభ్యులు ఆదివారం పిక్నిక్ కోసం ఓడలరేవు బీచ్‌కు వెళ్లారు.



## కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై పోరుకు పిలుపు

- సమరశంఖం పూరించిన బీజేపీ
- ప్రజాద్రోహ పాలనపై పోరాటమే ఎజెండా
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు



**హైదరాబాద్, జూలై 19**

తెలంగాణలో అధికారమే లక్ష్యమని, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై పోరుకు బీజేపీ సమరశంఖం పూరించిందని బీజేపీ రాష్ట్ర అధ్య క్షుడు రామచందర్‌రావు స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా పరిధిలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ ప్రజా సమస్యలను పూర్తిగా పక్కనబెట్టాయని విమర్శించారు. కేవలం తమ కుటుంబాలు, తమకు కావాల్సిన వ్యక్తుల స్వార్థ ప్రయోజనాల కోసమే ఆ రెండు పార్టీలు పరితపించాయని ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేకతపై బీజేపీ నిరంతరం పోరాడి ప్రజలను సిద్ధం చేస్తే, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కొన్ని అబద్ధపు వాగ్దానాలు, గ్యారంటీల ద్వారా అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. 'అధికారంలోకి వచ్చేటప్పుడు కాంగ్రెస్ ఒక విషయం గుర్తుపెట్టుకోవాలి..బిర్యానీ మేము వండితే, తిన్నది మీరు' అంటూ, బీజేపీ చేసిన పోరాటాల ఫలితాన్ని కాంగ్రెస్ అడ్డదారిలో అనుభవిస్తోందని ఎద్దేవా చేశారు. గతంలో బీఆర్ఎస్ చేసిన తప్పులనే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పునరావృతం చేస్తోందని మండిపడ్డారు. తెలంగాణలో ఏ రాజకీయ పార్టీ కూడా సంస్థాగతంగా బీజేపీతో పోటీ పడలేదని రాశీచందర్‌రావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న సుమారు 35,000 పోలింగ్ బూత్‌ల్లో, దాదాపు 31,000 బూత్‌లలో పూర్తి స్థాయి బూత్ కమిటీలను కలిగి ఉన్నామన్నారు.

నీతిమంతుని జ్ఞాపకము చేసుకొనుట ఆశీర్వదకరమగును సామెతలు :10:07

**ఆదరణ కూడిక**



తేది. 11-07-2026 శనివారం రోజు తెల్లవారు జామున మా తండ్రి గారైన

**కీ.శే. వంటెపాక యేసురత్నం గారు**

ప్రభువు నందు నిద్రించినారని తెల్పుటకు చింతిస్తున్నాము.

తేది. 20-07-2026 సోమవారం రోజు ఉదయం 10:00 గం॥లకు ఆదరణ కూడిక దైవజనుల సమక్షంలో జరుపబడును కావునా తామెల్లరు విచ్చేసి, మా కుటుంబ ఆధరణ కొరకు ప్రార్థించండి

కార్యస్థలం : మా స్వగృహమున- SLBC కాలని మార్కెట్ ఎదురుగా గురుకుల పాఠశాల పక్కన, నకిరేకల్, జి॥ నల్లగొండ సెల్ : 9704766220 9959492824

కూతుర్లు-అల్లుండ్లు : రెడ్డెపాక రవింద్రభారతి-సైదులు, బట్టు జ్యోతిరాణి - ప్రకాశ్, మేకల రాజకుమారి -విక్రమ్

మనుమండ్లు-మనుమరాండ్లు :

ప్రేమ విందు: మ॥ 1:00 గం॥కు

ఇట్లు / కుమారుడు-కోడలు : వంటెపాక రాజేంద్రప్రసాద్-అరణ్య

ప్రగతి ప్రింటర్స్, నకిరేకల్, 9849134916

# తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల సమావేశం...ఓయూ జేపీసీ

**అన్వేషనేత్రం,హైదరాబాద్ జులై 19:**

మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి న్యాయం జరిగే విధముగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేక కమిటీ విద్యార్థి నాయకులందరికీ సంప్రదింపులు చేసి ఏ ఒక్కరు కూడా నష్టపోకుండా అందరికీ న్యాయం జరిగే విధంగా మూడు నెలల పరిధిలో ఉద్యమకారులకు రావలసిన బెనిఫిట్స్ అవకాశాలను 250 గజాల స్థలమును ప్రభుత్వం ఇవ్వాలని దాని కొరకు డాక్టర్ పెడమర్తి రవి గారి ఆధ్వర్యంలో జేఏసీ కమిటీ ఏర్పాటు చేసుకొని కార్యచరణ ఏర్పాటు చేసుకొని విద్యార్థి ఉద్యమకారుల ఆశయాల కొరకు నిత్య ప్రోగ్రాములు చేయాలని ఈ యొక్క కమిటీ నిర్ణయించుకున్నది భవిష్యత్ కార్యాచరణ మంత్రులను కలిసి వినతి పత్రాలు ఇవ్వడం ముఖ్యమంత్రి గారి అపాయింట్మెంట్ తీసుకుని వారికి విద్యార్థి ఉద్యమకారుల



బాధలు విన్నవించడం ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నెరవేర్చుట కొరకు అన్ని యూనివర్సిటీ విద్యార్థులను కలుపుకొని ఒక ప్రెషర్ గ్రూపుగా ప్రభుత్వంపై ఒత్తిడి పెట్టే కార్యక్రమాలను తీసుకోవాలని నిర్ణయించడం జరిగింది భవిష్యత్తులో తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనం నిర్ణయించే అవకాశం కూడా ఉన్నది ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా



విచ్చేసిన డాక్టర్ పిడమర్తి రవి, డాక్టర్ సాంబశివ గౌడ్, తెలంగాణ జాన్ దర్శన్, డాక్టర్ అందే కృష్ణ, గద్దల అంజిబాబు, కందుల శీను, రహీం, దాత్రిక స్వప్న, డాక్టర్ రేష్మ హుస్సేన్, డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ రాందాస్ నాయక్, డాక్టర్ వేల్పుల కుమార్, సంపత్ నాయక్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులకు చిరు సన్మానం

### ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**అన్వేషనేత్రం, జులై 19:**

జనంపల్లి పద్మశాలి సంఘం, అధ్యక్షుడుకి ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుభాకాంక్షలు తెలియచేశారు రామన్నపేట మండలం జనంపల్లి గ్రామంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన వనం శ్రీనివాస్ ని, అలాగే స్కిల్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన సంగిశెట్టి సుదర్శన్ ని ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో సంఘాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. నూతనంగా ఎన్నికైన నాయకత్వం



సభ్యులందరినీ కలుపుకొని సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.పద్మశాలి సోదరుల సంక్షేమానికి, వారి వృత్తిపరమైన అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని తెలిపారు. నూతన అధ్యక్షులకు వారి బాధ్యతల్లో అన్ని విధాలా



విజయాలు చేకూరాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన

# ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్ నియోజకవర్గం,నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 02, 03, 04, 12, 13, 14 వార్డులకు చెందిన మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం మాట్లాడుతూ...రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మహిళల సంక్షేమం,



సాధికారతకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేస్తున్నామని తెలిపారు.ప్రజలకు కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, వడ్డీలేని రుణాలు వంటి సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్నామని పేర్కొన్నారు."ఈ ప్రభుత్వం మీ



ప్రభుత్వం... ప్రజల సంక్షేమే మా ప్రభుత్వ లక్ష్యం" అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.వచ్చే నెలలో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు నకిరేకల్ పట్టణానికి విచ్చేయనున్నారని తెలిపారు.అలాగే నకిరేకల్ పట్టణానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేయడం ఆనందదాయక విషయమని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో చేరిన టిఆర్ఎస్ నాయకులు

### పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**అన్వేషనేత్రం, జులై 19:**

నకిరేకల్ నియోజకవర్గం కట్టంగూర్ మండలం ఈదులూర్ గ్రామానికి చెందిన చింత వెంకటనర్సయ్య నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం వారిని శాలువాతో ఘనంగా సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అదే విధంగా, కట్టంగూర్ మండలం మల్లారం గ్రామ ఉప సర్పంచ్



దండెపల్లి జగదీష్ గారు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, నేడు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు వారికి



కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తూ, ప్రజా సేవలో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు.

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ -- దళిత విభాగం

**అన్వేషనేత్రం, హైదరాబాద్ జులై 19:**

గాంధీ భవన్, హైదరాబాద్ గాంధీ భవన్, హైదరాబాద్ దళిత విభాగంలో 30 మంది నాయకులకు పార్టీ పదవులు -- టీపీసీసీ దళిత విభాగం గౌరవ శాసనసభ్యులు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ దళిత విభాగం అధ్యక్షులు శ్రీ కవంపల్లి సత్యనారాయణ గారి ఆదేశాల మేరకు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ దళిత విభాగానికి సంబంధించిన వైస్ చైర్మన్లు, జనరల్ సెక్రటరీలు, సెక్రటరీలు మరియు డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ల నియామకాల జాబితాను విడుదల చేసినట్లు టీపీసీసీ దళిత విభాగం అధికార ప్రతినిధి హెచ్.ఆర్. మోహన్ తెలిపారు.అఖిల భారత కాంగ్రెస్ కమిటీ దళిత విభాగం జాతీయ అధ్యక్షులు శ్రీ రాజేంద్ర ప్రసాద్ గౌతమ్ గారి ఆమోదంతో సుమారు 30 మంది నాయకులకు వివిధ పార్టీ బాధ్యతలు అప్పగించబడ్డాయి.ఈ నియామకాలు టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారు, ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ గారు, ఏఐసీసీ దళిత విభాగం చైర్మన్ శ్రీ మల్లికార్జున్ కొప్పుల రాజు గారు మరియు పార్టీ అధిష్ఠానం ఆశీస్సులు, ఆదేశాల మేరకు చేపట్టబడ్డాయి.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన నాయకులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని హెచ్.ఆర్. మోహన్ ఆకాంక్షించారు.-- హెచ్.ఆర్. మోహన్ అధికార ప్రతినిధి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ -- దళిత విభాగం




## వర్ధంతి,దశదిన కర్మ కార్యక్రమాలలో పాల్గొన్న ప్రభుత్వ వీపు ఎమ్మెల్యే వేముల వీరేశం



**అన్వేషనేత్రం, జులై 19:**

నకిరేకల్ నియోజకవర్గం నకిరేకల్ పట్టణానికి చెందిన గుండు వెంకన్న ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి.కేతపల్లి మండలం చెర్కుపల్లి గ్రామ సర్పంచ్ అల్లి మల్లేష్ గారి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి దశదిన కర్మకు కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన..
ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం

# TPCC SC డిపార్ట్‌మెంట్ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన మాసనగారి నాగరాజు

AICC SC డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ౡజజ ౨ాజ డిపార్ట్మెంట్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీలో తనను రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు మాసనగారి నాగరాజు పార్టీ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "నాపై నమ్మకంతో అవకాశం ఇచ్చినందుకు చురుకుగా పనిచేసి రాహుల్ గాంధీ గారిని ప్రధానిగా చేయడమే లక్ష్యంగా పార్టీకి ఉత్సాహంగా సేవలు అందిస్తాను" అని అన్నారు.తన నియామకానికి కారణమైన ఘా×జజ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారు, ౨ాజ డిపార్ట్మెంట్ జాతీయ అధ్యక్షులు రాజేంద్రపాల్ గౌతమ్ గారు, ౡజజ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు, ౡజజ ౨ాజ డిపార్ట్మెంట్ అధ్యక్షులు కావెంపల్లి సత్యనారాయణ గారు, రాష్ట్ర మంత్రి దామోదర రాజనర్సింహ గారు మరియు రాష్ట్ర, జిల్లా, మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు




## మాదిగలకు ఏఐ ద్వారా స్వయం ఉపాధి శిక్షణ -- ఆర్థిక సాధికారతే లక్ష్యం



### డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

**కరీంనగర్ జిల్లా జూలై 19 :**

మాదిగ సమాజ యువత, మహిళలు మరియు నిరుద్యోగులకు కృత్రిమ మేధస్సు (ఘా×) ఆధారిత స్వయం ఉపాధి అవకాశాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ మరియు మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తెలిపారు.రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టి, తెలంగాణ రాష్ట్రంలోని మాదిగ యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత ఉపాధి అవకాశాలు, డిజిటల్ నైపుణ్యాలు, ఆన్‌లైన్ వ్యాపార అవకాశాలు, చిన్న పరిశ్రమలు మరియు స్వయం ఉపాధి మార్గాలపై శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాదిగ సమాజాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని, శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు మరియు స్వయం ఉపాధి ఏర్పాటుకు అవసరమైన మార్గదర్శకత్వం, సలహాలు కూడా అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ టీ అశోక్ కుమార్ గారు మాట్లాడుతూ, ఏఐ ఆధారిత ఉపాధి అవకాశాలు గ్రామీణ యువతకు కూడా అందుబాటులోకి తీసుకువచ్చి, ప్రతి జిల్లాలో ప్రత్యేక శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి వచ్చిన స్వయం ఉపాధి కోఆర్డినేటర్లు, వాలంటీర్లు మరియు ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ జిల్లాల్లో శిక్షణ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం ద్వారా వేలాది మంది మాదిగ యువత, మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి, సమాజ అభివృద్ధికి తోడ్పడతారని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎలుకటి జనార్దన్, కుడెలి ప్రవీణ్, అధికార ప్రతినిధి వడ్లూరి శ్రీనివాస్ , ఉమ్మడి వరంగల్ మీడియా అధ్యక్షులు జిల్లా రమేష్ , గోవింద్ శ్వేత ,గాదెపాక గోపి, మంతెన స్వామి, ప్రభాకర్, కడారి రమేష్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



# సర్‌పై నిర్లక్ష్యాన్ని సహించబోం



**3వ తేదీ దాకా నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారాన్ని తలపించాలి**

**నేడు ఇన్‌చార్జ్ మంత్రులు జిల్లాల్లో సర్‌పై సమీక్ష**

**పదవులు, పోస్టుల కోసం ప్రదక్షిణలు వద్దు**

**ఆగస్టు 3 దాకా ఎవ్వరూ గాంధీభవన్‌కు రావొద్దు**

**సర్‌పై జూమ్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్, జూలై 19**

సర్‌పై ఆగస్టు మూడో తేదీ వరకు యుద్ధం చేయాలని, నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారాన్ని తలపించాలని, ఓటర్ జాబితాలో పేర్లను నమోదు చేయించాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. నాయకులు అందరూ ఈ 15 రోజులూ సర్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, క్షేత్రస్థాయిలో తిరగాలన్నారు. సోమవారం ఇన్‌చార్జ్ మంత్రులు జిల్లాల్లో సర్‌పై సమీక్షా సమావేశాలు నిర్వహిస్తారని సీఎం తెలిపారు.ఇన్‌చార్జ్‌లైన ఎంపీలు పనిచేయకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చైర్మన్ పదవులు, పార్టీ పోస్టులు కావాలని ప్రదక్షిణలు చేయొద్దని, గాంధీభవన్ చుట్టూ ఎవరూ తిరగొద్దని, అలాంటి వారి కి అపాయింట్‌మెంట్లు కూడా ఇవ్వొద్దని స్పష్టం చేశారు. ఆగస్టు 3వ తేదీ వరకు నాయకులు గాంధీభవన్‌కు ఎవ్వరు కూడా రావొద్దని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించారు. కొందరు నాయకులు హైదరాబాద్‌లో కూర్చుంటున్నారని, గ్రామాల్లోకి వెళ్లి పనిచేయడం లేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు.సర్(ఎస్ఐఆర్) పైన పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన జూమ్ సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం సర్ గడువును ఆగస్టు 3 వరకు పొడిగించిందని, దీనిని ఒక అవకాశంగా తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్‌పై 489 సమావేశాలు జరిగాయని తెలిపారు. బాగా వెనుకబడిన నియోజకవర్గాల్లో ఇప్పటికైనా స్పందించి సమావేశాలు నిర్వహించాలని సీఎం సూచించారు.సోమవారం పది మంది ఇన్‌చార్జ్ మంత్రులు అన్ని జిల్లాల్లో సర్‌పైన సమీక్షా సమావేశాలు నిర్వహిస్తారని, ఎంపీలు పార్లమెంట్ సమావేశాల్లో ఉన్నా కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు జరపాలన్నారు. ఇన్చార్జీలుగా వ్యవహరిస్తున్న చోట ఎంపీలు పని చేయకపోతే కఠినంగా వ్యవహరిస్తామని సీఎం సున్నితంగా హెచ్చరించారు. పార్టీ పరంగా ఎస్ఐఆర్ ఇన్‌చార్జులుగా ఉన్న వారు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలన్నారు.ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, చైర్మన్లు బీఎల్‌ఓల రిపోర్టుల కంటే బీఎల్‌ఏల రిపోర్టులను పరిశీలించాలని సూచించారు. బీఎల్‌ఓల రిపోర్టుల మీద మాత్రమే ఆధారపడితే కఠిన చర్యలు ఉంటాయని సీఎం హెచ్చరించారు. పార్టీ పరంగా పనిచేస్తున్న బీఎల్‌ఏలను నాయకులు సమర్థవంతంగా ఉపయోగించాలన్నారు. నాయకులు పూర్తిగా క్షేత్రస్థాయిలో ఉండాలి.

**సర్‌పై నిర్లక్ష్యాన్ని సహించబోం: టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్**

సర్ ప్రక్రియ చాలా కీలకమైనదని, ఎవ్వరు కూడా నిర్లక్ష్యం చేయవద్దని పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. నాయకులందరూ వారి నియోజకవర్గాల్లో సర్ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆగస్టు 3వ తేదీ వరకు సర్ ప్రక్రియపైనే ఉండాలన్నారు. చిన్న నిర్లక్ష్యాన్ని కూడా సహించేది లేదని, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జ్‌లు సర్ పనులను వేగవంతం చేసి బీఎల్‌ఏలకు సహకారం అందించాలని మహేష్‌కుమార్‌గౌడ్ సూచించారు.దేశంలో సర్ వల్ల జరిగిన నష్టాలను గుర్తించి ఇక్కడ అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఎన్నికల ప్రచారంలో మనం ఎంత కష్టపడుతామో అలాగే ఇప్పుడు ఈ పనులను చేయాలన్నారు. సర్ పనులు పూర్తయ్యే వరకు నియోజకవర్గాల్లో ఉండి.. అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా నష్టపోకుండా చూడాలన్నారు.

**హైదరాబాద్ చుట్టూ తిరుగుతామంటే కుదరదు..**

హైదరాబాద్ చుట్టూ తిరుగుతామంటే కుదరదని, వచ్చే పది రోజులు ఎన్నికల ప్రచారం తరహాలో నియోజకవర్గాల్లో పర్యటించాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులు, కార్పొరేషన్ చైర్మన్లు, ఎస్ఐఆర్‌కు నియమించిన పార్టీ ఇనాచార్జ్‌లు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందేనని స్పష్టం చేశారు. బీఎల్ఏ, బీఎల్ఓ రిపోర్టులను గాంధీభవన్ టీం ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు.అంతే కాకుండా సర్‌ను ఇన్‌చార్జ్ మంత్రులు పూర్తి పర్యవేక్షణ చేయాల్సిందేనని, అన్నింటికీ వారిదే బాధ్యత అన్నారు. ఈనెల 30న మళ్లీ పూర్తిస్థాయి సమీక్ష నిర్వహిస్తామని, అసెంబ్లీల వారీగా నివేదికలు తీసుకుంటామని సీఎం తెలిపారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరింత బాధ్యత తీసుకుని ఇన్చార్జ్ మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ ఇన్‌చార్జ్‌లను సమన్వయం చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ సర్‌పై సీరియస్‌గా దృష్టి సారించాలన్నారు.బాగా పనిచేసే100 మంది బీఎల్‌ఏలకు రాహుల్‌గాంధీని కలిసి ఫొటో దిగే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, సర్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

# ఎల్ నినోను ఎదుర్కొందాం

**మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు**

**కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షా సమావేశం**

**రైతులను, ప్రజలను కాపాడుకుందాం**

**ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలి**

**తాగునీటి కొరత సమస్యపై ఇప్పటినుంచే ప్రణాళికలు రూపొందించాలి**

**ప్రతీనీటిచుక్కను ఒడిసిపడదాం: మంత్రి పొన్నం ప్రభాకర్**

**అందరం భాగస్వాములమై ఎదుర్కొందాం: మంత్రి అడ్లూరి లక్ష్మణ్**



**కరీంనగర్, జూలై 19**

సూపర్ ఎల్‌నినో పరిస్థితులను సమిష్ఠిగా ఎదుర్కొని రైతులు, ప్రజలను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మిషన్ మోడ్ లో పనిచేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఆదివారం ఉమ్మడి కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, చింతకుంట విజయ రమణారావు స్పెషల్ చీఫ్ సెక్రటరీ మహేష్ దత్ ఎక్కా, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లతో కలిసి సూపర్ ఎల్‌నినో పరిస్థితులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ..అందరం సమన్వయంతో పనిచేస్తే ప్రకృతి విసరి సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, ప్రస్తుత సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా సూపర్ ఎల్నినో ప్రభావం తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరించిన నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యలను ఇప్పటికే ప్రారంభించిందన్నారు. రైతునేస్తం, గ్రామసభల ద్వారా రైతులకు ముందుగానే పరిస్థితులను వివరించాలన్నారు. తెలంగాణతోపాటు, మహారాష్ట్ర, కర్ణాటకపై కూడా ఎల్‌నినో ప్రభావం ఉండే అవకాశం ఉందన్నారు. రాబోయే రోజుల్లో తాగునీటి సమ స్యలు కూడా తలెత్తే అవకాశం ఉందన్నారు. భూగర్భ జలాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అధికారులు పనిచేయాలన్నారు.రైతులు తక్కువనీటితో సాగయ్యే పంటల వైపు మొగ్గుచూపేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యామ్నాయ పంటల సాగుకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఎల్‌నినో ప్రభావం రాష్ట్రం ముందు న్న అతిపెద్ద సవాల్ అని, రాజకీయాలకతీతంగా కలిసి పనిచేస్తూ రైతులను, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వం తొలిసారిగా ముందస్తు చర్యలు చేపట్టిందన్నారు.జిల్లాల కలెక్టర్లు యాక్షన్ ప్లాన్ తో క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రతీ జిల్లాకు ఒక సీనియర్ అధికారిని నియమిస్తున్నామని, ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఆరుతడి పంటలపై రైతుల కు అవగాహన కల్పించాలన్నారు. తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్య లు చేపట్టాలని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లా డుతూ.. ప్రతీ వర్షపు నీటి చుక్కను ఒడిసిపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ఉద్యమం చేపట్టాలని, ఇంటి నిర్మాణ అనుమతులు మంజూరు చేసే సమయంలోనే రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, ఇంకు డు గుంతల నిర్మాణాన్ని తప్పనిసరి చేయాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారు లు, స్వచ్ఛంద సంస్థలు, యువజన, మహిళా సంఘాలు కలిసి ఉమ్మడి కార్యాచరణతో ఎల్‌నినో పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవాలని మంత్రి పొన్నం పిలుపునిచ్చారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. కరోనాను సమిష్ఠిగా ఎదుర్కొన్నట్లే ఎల్‌నినో సంక్షోభాన్ని కూడా అధిగ మించవచ్చని, అదే స్ఫూర్తి, సమన్వయంతో ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. సాగు, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా చర్య లు చేపట్టాలని, ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. పంచాయి తీ కార్యదర్శుల నుంచి జిల్లా కలెక్టర్ల వరకు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని రైతులను,ప్రజలను ఎల్‌నినో నుంచి కాపాడుకోవాలని వివరించారు.

# సాగునీటి సంస్థల బలోపేతం



**రుణభారం తగ్గింపునకు కొత్త ప్రణాళికలు**

**తక్కువ వడ్డీకే నిధుల సేకరణ**

**పది రోజుల్లో కార్యాచరణ సిద్ధం చేయాలి**

**అధికారులకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశం**

**హైదరాబాద్, జూలై 19**

సాగునీటి సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేసి, స్వయం సమృద్ధి సాధించేలా కార్యాచరణ రూపొందించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. రుణభారం తగ్గించి, తక్కువ వడ్డీకి దీర్ఘకాలిక రుణా లు సమీకరించేలా పది రోజుల్లో ప్రణాళికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. సాగునీటి సంస్థల ఆర్థిక పరిస్థితి, నిధుల సమీకరణ, రుణాల పునర్ వ్యవస్థీకరణపై ఆదివారం హైదరాబాద్ కుందన్ బాగ్‌లోని క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్‌పై ఆధారపడకుండా ఆర్థిక ఒత్తిళ్లను తగ్గిస్తూ సాగునీటి సంస్థలకు స్థిరమైన నిధుల సమీకరణ మార్గాలను అన్వేషించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇందులో భాగంగా సాగునీటి సంస్థలకు చెందిన ఖాళీ భూముల్లో సౌర విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం, లీజుకు ఇచ్చి ఆదాయం పొందే అవకాశాలను పరిశీలించాలన్నారు.నిజాంసాగర్‌తో పాటు ఇతర జలాశయాల పరిసరాల్లో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల సాధ్యతను అధ్యయనం చేయాలని సూచించారు. రైతులపై ఎటువంటి భారం పడకుండా ప్రతిపాదనలను పరిశీలించిన తర్వాతే అమలు చేయాలని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న చట్టబద్ధ ఆడిట్లను వెంటనే పూర్తి చేయాలని, ఆడిటర్ల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.అధిక వడ్డీతో తీసుకున్న రుణాలను తక్కువ వడ్డీకి పునర్ వ్యవస్థీకరిస్తే ప్రభుత్వంపై ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. ప్రస్తుతం 11 శాతం వడ్డీతో ఉన్న రుణాలను తక్కువ వడ్డీకి మార్చితే ఏటా రూ.250 కోట్ల వరకు ఆదా అయ్యే అవకాశం ఉందని మంత్రికి అధికారులు వివరించారు. ప్రతి సాగునీటి ప్రాజెక్టుకు సంబంధించిన రుణ వివరాలు, వడ్డీ, చెల్లింపులు, పనుల పురోగతి, పూర్తి చేయడానికి అవసరమైన నిధులు తదితర అంశాలతో నివేదిక సిద్ధం చేయాలని మంత్రి పేర్కొన్నారు.తక్కువ పెట్టుబ డితో త్వరగా పూర్తయ్యే ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రుణభారం లేని ఒక సాగునీటి సంస్థ ద్వారా నిధులను సమీకరించే అవకాశాన్ని మంత్రి పరిశీలించారు. శాఖకు చెందిన భూములు, ఇతర ఆస్తుల వివరాలను 15 రోజుల్లో సిద్ధం చేసి వనరుల సమీకరణకు ఉపయోగించాలని వివరించారు.భూసేకరణ పరిహారానికి ఇప్పటికే విడుదల చేసిన నిధులను ఆలస్యం చేయకుండా రైతులకు చేరేలా చూడాలన్నా రు. సమావేశంలో నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీధర్, ఇంజనీర్ ఇన్ –చీఫ్ (జనరల్) రమేష్‌బాబు, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎల్ఐజీ ఇళ్లకు శ్రీకారం



**క్యూర్ పరిధిలో ప్రారంభం**

**మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్, జూలై 19**

రాష్ట్రంలో పేదవాడి సొంతింటి కల నెరవేరే వరకు ఇందిరమ్మ ఇళ్ల యజ్ఞం నిరంతరంగా కొనసాగుతుందని రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. క్యూర్ పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఎల్ఐజీ ఇళ్లకు సోమవారం శ్రీకారం చుట్టనున్నారు. ఉదయం 11.30 గటలకు సచివాలయంలో హైదరాబాద్, రంగారెడ్డి ఇన్‌చార్జ్ మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు,హైదరాబాద్ జిల్లా మంత్రి మహ్మద్ అజారుద్దీన్‌తో కలిసి ఎల్ఐజీ ఇళ్ల దరఖాస్తు విధానం, అర్హతలు, బ్రోచర్‌ను విడుదల చేయనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా ఏర్పాట్లను సమీక్షించారు. ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాలపై దృష్టి సారించిన ప్రభుత్వం.. ఇప్పుడు హైదరాబాద్‌తో పాటు పట్టణ ప్రాంతాల్లో పేదల సొంతింటి కల నిజం చేయబోతున్నామని చెప్పారు.

# గృహప్రవేశ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం



**అన్వేషనేత్రం, జులై 19:**



తన సమీప బంధువు వేముల రంజిత్ స్వగృహంలో నిర్వహించిన హోమం కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత తదితరులు ఉన్నారు.

# విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన నరేంద్ర మోడీ సర్కారు తక్షణమే రాజీనామా చేయాలి




## దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు సుప్రీంకోర్టు న్యాయవాది కృష్ణ

**అన్వేషనేత్రం,హైదరాబాద్ జులై 19:**

దేశంలో విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం తక్షణమే రాజీనామా చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు సుప్రీంకోర్టు న్యాయవాది కృష్ణ డిమాండ్ చేశారు.నేడు వారు మాట్లాడుతూ 2014 నుండి నేటి వరకు దేశంలో జాతీయ స్థాయిలో జరిగిన అన్ని పరీక్షల నిర్వహణ ప్రధానంగా నీటి ప్రవేశ పరీక్షలో జరిగిన లీకేజీలు సీబీఎస్ఈ లో జరిగిన అవినీతి అక్రమాలు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో జరిగిన అవినీతి అక్రమాలు ఆర్ఆర్బి ఆర్ఆర్బి, బ్యాంకు పరీక్షలు ఉన్న మిలటరీ రంగంలో ఉన్న ఉద్యోగ పరీక్షలు అన్నీ కూడా అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని బాధ్యత వహించి దేశ ప్రధాని నరేంద్ర మోడీ తన పదవికి రాజీనామా చేయాల్సిందేనని భారత పౌర సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి నేతృత్వంలో జరిగిన పరీక్ష లీకేజీలపై కేంద్రంగా ఢిల్లీలోని జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ చీఫ్ ఆ విజిట్ దీప్ కే నేతృత్వంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు జరుగుతున్న ప్రజా పోరాటాలకు దళిత బహుజన పార్టీ సంపూర్ణ మద్దతిస్తుందన్నారు.గతంలో కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా కోరడం జరిగిందని ప్రస్తుతం మోడీ నేతృత్వంలో ఉన్న యూనియన్ గవర్నమెంట్ మంత్రిమండలి అంతాలలో పూర్తిగా అవినీతి అక్రమాల్లో కోల్పోయారని ఆరోపించారు భారత రాజ్యాంగాన్ని పక్కనపెట్టి రాజ్యాంగాన్ని అమలుపరుస్తున్నారని వ్యక్తం చేశారు. మోడీ ఈ దేశానికి చేసింది ఏమి లేదని లేదన్నారు అన్ని రంగాలలో భారత్ పరువు పోయిందని, ప్రధాని మోడీ మంత్రి మండలి చూసి ప్రపంచ దేశాలు నవ్వుకుంటున్నాయని అన్నారు దేశంలోని రాజ్యాంగ వ్యవస్థలన్నీ ఆర్ఎస్ఎస్ గుప్పిట్లో పెట్టుకుని దేశ భవిష్యత్తుని సర్వనాశనం చేస్తున్నారని భారతదేశానికి విదేశీ శక్తుల నుండి ప్రమాదం లేదని ఆర్ఎస్ఎస్ బిజెపితోనే అత్యంత ప్రమాదమని హెచ్చరించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలని బిజెపి ఎంపీలు ఎమ్మెల్యేలు బహిరంగంగా హెచ్చరిస్తున్నారని, ప్రజా వోట్ తో కాకుండా ఈవీఎంల ట్యాంపరింగ్ తో పార్లమెంటును కబ్జా చేశారని ఆరోపించారు.ఇలాంటి దేశద్రోహుల బిజెపి మోడీష క్రిమినల్ మాఫియా రాజ్యాన్ని బొంద పెట్టకపోతే భారతీయ పౌర సమాజానికి భవిష్యత్తు లేదని సామాజిక బానిసత్వం తప్పదని హెచ్చరించారు.ఇలాంటి దయనీయ పరిస్థితుల్లో మోదీశా సర్కార్ హటావో దేశ్ బచావో నినాదంతో యావత్తు పౌర సమాజం ఎన్డీఏ ప్రభుత్వం పై తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. మోడీ షా ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా సోమవారం నాడు కాక్రోచ్ జనతా పార్టీ మరియు ఇతర ప్రజాస్వామీకా శక్తుల సోషలిస్ట్ కమ్యూనిస్టు విప్లవ శక్తుల ఆధ్వర్యంలో నిర్వహించే చలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి దళిత బహుజన పార్టీ శ్రేణులు పాల్గొంటారని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ బి.ధర్మరాజుగౌడ్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి మోహన్ రావు, దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ గణేష్,మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.సర్ పేరుతో దళితులు ముస్లింలు ముస్లింలు క్రైస్తవులు బౌద్ధులు సిక్కులు మతాల ఓట్లను తీసేసే కుట్ర భారత ఎన్నికల కమిషన్ ద్వారా మోడీ ప్రభుత్వం చేయడం అత్యంత దేశ ద్రోహం అన్నారు.



**మట్టి పాత్రలో బోనం... మన సంప్రదాయానికి గౌరవం...**



అన్వేషనేత్రం,హైదరాబాద్ జులై 19: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక.. ఆషాఢ బోనాల సందర్భంగా అమ్మవారికి మట్టి పాత్రలో బోనం సమర్పిద్దాం...!! కుమ్మరి కళాకారులకు అండగా నిలుద్దాం..! పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..ఆరోగ్యవంతమైన జీవనానికి శ్రీకారం చుడదాం..!!

శ్రీమతికొండా సురేఖ
అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు

మీ.. సిలివేరు అనిల్
యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు

# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా.. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త శ్రమించాలి

## యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు సిలివేరు అనిల్

**అన్వేషనేత్రం,హైదరాబాద్ జులై 19:**

రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధినేత పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ భారతదేశానికి బావి భారత ప్రధాని కావాలని ప్రతి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కోరుకుంటున్నారని,యువజన కాంగ్రెస్ కొండా యువసేన రాష్ట్ర నాయకులు సిలివేరు అనిల్ అన్నారు.దీనికిగాను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని వారి పక్షాన నిలబడాలన్నారు.అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ చేపట్టే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయాలన్నారు.ఐక్యతతో ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ పనిచేస్తే కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు.ప్రజల ఆశీర్వాదంతో రాహుల్ గాంధీ రాబోయే రోజుల్లో బావి భారత దేశ ప్రధాని కావాలన్న లక్ష్యంతో ప్రతిఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు.యువత ఉద్యోగ అవకాశాలు పెంచడం అన్నదే రాహుల్ గాంధీ మరియు కాంగ్రెస్ పార్టీ ప్రధాన్యత అంశం అన్నారు. అలాగే రైతులకు ఎక్కువ మద్దతు, వ్యవసాయానికి ప్రోత్సాహం కూడా అందులో ఒకప్రధానాంశం అన్నారు. విద్య,ఆరోగ్య రంగాల్లో ప్రభుత్వ పెట్టుబడులు పెంచడం అందులోని ఓ లక్ష్యం అన్నారు.సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ పై దృష్టి పెట్టడం అందులో భాగమన్నారు.రాహుల్ గాంధీ ఎప్పుడూ ప్రజల సమస్యల కోసం పోరాడే నాయకుడు అన్నారు. రైతుల హక్కులు,యువతకు ఉద్యోగాలు,మహిళా సాధికారత, సామాజిక న్యాయం,రాజ్యాంగ పరిరక్షణ వంటి అంశాలపై నిరంతరం ఆయన స్వరం వినిపిస్తున్నారన్నారు.దేశంలోని ప్రతి వర్గ ప్రజలకు సమాన అవకాశలు కల్పించాలన్న ఆలోచనతో ఆయన పని చేస్తూ ముందుకు సాగుతున్నారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతున్నందున ప్రజల ఆశీర్వాదంతో రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ దేశ ప్రధాన మంత్రి అవుతారని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రగడ



విశ్వాసమన్నారు.ఆయన నాయకత్వంలో భారతదేశం మరింత అభివృద్ధి,సమానత్వం మరియు ప్రజాస్వామ్య విలువల దిశగా ముందుకు సాగుతుందని కార్యకర్తలు నమ్ముతున్నారని సిలివేరు అనిల్ అన్నారు.

# సెప్టెంబర్ 16న రెండు తరాల తెలంగాణ ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనం

## డాక్టర్ పిడమర్తి రవి
## -రేవంత్ రెడ్డి పై ప్రేమ యుద్ధం చేయాలనుకుంటున్న ఉద్యమకారులు
## -కేకే కమిటీ వేసిన ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు

**అన్వేషనేత్రం,హైదరాబాద్ జులై 19:**

తొలి మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలను తెగించి రాష్ట్రం సాధించిన తెలంగాణ ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనం సెప్టెంబర్ 16న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామని అప్పటి తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. తెలంగాణ రాష్ట్రం తెచ్చింది కేవలం విద్యార్థులు మాత్రమేనని వచ్చిన రాష్ట్రంలో విద్యార్థులకు రావలసిన ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు తమ ఉద్యమం ముందుకు సాగుతుందని రేవంత్ రెడ్డి పై ప్రేమ యుద్ధం మొదలు పెడతామని తెలంగాణ రాష్ట్ర సాధించిన వీరోచత ఉద్యమ వీరులకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం సముచిత స్థానం కల్పించి ఉద్యమకారులకు రావాల్సిన సంక్షేమ ఫలాలు అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేకే కమిటీని నియమించడం తెలంగాణ ఉద్యమకారులపై ఉన్న చిత్తశుద్ధి అని రేవంత్ రెడ్డి గారు ఉద్యమకారులను గుర్తించి వారికి రావాల్సిన హక్కులను ఉద్యమకారులకు అందిస్తే మరో 20 ఏళ్ల పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగుతారని వారి నాయకత్వాన్ని తెలంగాణ ఉద్యమకారులు బల పరుస్తారని అన్నారు.తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం అదేవిధంగా గుర్తింపు కార్డు మరియు పెన్షన్ ఇవ్వాలని ప్రధానమైన డిమాండ్ తో ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణంలో తెలంగాణ ఉద్యమకారులు ఐక్య సంఘ నాయకులు పాల్గొని మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధానోక్తలు మాట్లాడుతూ సెప్టెంబర్ 16న నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనాన్ని విజయవంతంకై అన్ని జిల్లా మరియు యూనివర్సిటీలు సందర్శించి సన్నాహక సమావేశాలు నిర్వహించే అప్పటి తెలంగాణ విద్యార్థి గర్జన ఎలా నిర్వహించాము అదే



స్థాయిలో మరో సభ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అప్పటి ఉద్యమకారులు రాత్రిక స్వప్న, రాస వెంకట్ ముదిరాజ్,వడ్డే ఎల్లన్న,సంపత్ నాయక్, గద్దల అంజిబాబు, సాంబశివ గౌడ్, చెరుకు మణికంఠ,ఎండి రహీం,ఎండల ప్రదీప్,గద్దం శ్రీరామ్, డాక్టర్ రేష్మ హుస్సేన్, కందుల శ్రీను,ముత్యం గౌడ్,అందే కృష్ణ, దర్శనం జాన్,మండ్ల రవి, పల్స ఆంజనేయులు,బోరెల్లి సురేష్, వెంకట్,తిరుమనపల్లి ప్రశాంత్, వెంకట్ నాయక్,జోగు గణేష్, మొగిలిగిద్ద ప్రసాద్,కల్వకుర్తి శ్రీశైలం, ఆరె కంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేదే నిజమైన జర్నలిజం

## మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి

**అన్వేషనేత్రం,హైదరాబాద్ జులై 19:**

ఆదివారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో అకాడమీ ఆధ్వర్యంలో,జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను మరింత మెరుగుపర్చేందుకు నిర్వహిస్తున్న రెండు రోజుల జర్నలిస్టుల శిక్షణా శిబిరం ప్రారంభమైంది.మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కె. శివసేన రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు మారుతున్న కాలానికి అనుగుణంగా తమ వృత్తి నైపుణ్యాలను నిరంతరం పెంపొందించుకోవాలని,ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే నిష్పక్షపాత, బాధ్యతాయుతమైన జర్నలిజాన్ని ఆచరించాలని పిలుపునిచ్చారు.కె. శివసేన రెడ్డి మాట్లాడుతూ, మీడియా ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమని పేర్కొన్నారు. మారుతున్న సాంకేతిక పరిణామాలు,డిజిటల్ మీడియా విస్తరణ,సామాజిక మాధ్యమాల ప్రభావం నేపథ్యంలో జర్నలిస్టులు నిరంతరం తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.రాజకీయ లేదా అధికార ఒత్తిళ్లకు లొంగకుండా ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వాస్తవాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఫేక్ న్యూస్ వ్యాప్తి పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వాస్తవ



నిర్ధారణ (ఫ్యాక్ట్ చెకింగ్), నైతిక విలువలు, విశ్వసనీయతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చిన్న పత్రికలు, డిజిటల్ మీడియా,యూట్యూబ్ వేదికల్లో పనిచేసే జర్నలిస్టుల్లోనూ విశేష ప్రతిభ ఉందని, నిజాయితీతో పనిచేసే వారికి గుర్తింపు తప్పకుండా లభిస్తుందని పేర్కొన్నారు.అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిజం వృత్తికి నిరంతర అధ్యయనం అవసరమైన అని పేర్కొన్నారు.ఎంతటి అనుభవం ఉన్నప్పటికీ మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త పరిజ్ఞానం, సాంకేతికత,చట్టాలు,సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.గ్రామీణ జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు రాష్ట్రవ్యాప్తంగా మీడియా అకాడమీ శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని ప్రజలకు ఉపయోగపడే బాధ్యతాయుతమైన జర్నలిజాన్ని అందించాలని ఆయన పిలుపునిచ్చారు.శిక్షణా శిబిరంలో సీనియర్ జర్నలిస్టులు దిలీప్ రెడ్డి,మార్కండేయ,సుధాకర్ రెడ్డి, గోవింద్ రెడ్డి డిజిటల్ జర్నలిజం, సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ), మీడియా నైతిక విలువలు, సమకాలీన జర్నలిజం అంశాలపై పాల్గొనేవారికి అవగాహన కల్పించారు.ఇతర నిపుణులు జర్నలిజంలో వృత్తి నైతిక విలువలు, వార్తా రచనలో ప్రమాణాలు,డిజిటల్ యుగంలో జర్నలిస్టులు అనుసరించాల్సిన బాధ్యతలు,మానవ అక్రమ రవాణా,బాల కార్మిక వ్యవస్థ,వెట్టి చాకిరి నిర్మూలన, బాధితుల పునరావాసంలో మీడియా పోషించాల్సిన పాత్రపై సమగ్రంగా వివరించారు.అదేవిధంగా శిబిరంలో సామాజిక సందేశంతో రూపొందిన "నెరవేరిన కల" ఫీచర్ చిత్రాన్ని ప్రదర్శించారు రాష్ట్రంలోని వివిధ జిల్లాల జర్నలిస్టులు అకాడమీ నిర్వహించే రెండు రోజుల శిక్షణా శిబిరాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని తమ వృత్తి నైపుణ్యాలను మరింత పెంపొందించుకోవాలని,ప్రజలకు విశ్వసనీయమైన,బాధ్యతాయుతమైన,నిష్పక్షపాత జర్నలిజాన్ని అందించాలని వక్తలు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మధు, సీనియర్ జర్నలిస్టులు, నిపుణులు, వివిధ జిల్లాల నుంచి హాజరైన జర్నలిస్టులు,అధికారులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి వివాదం ముగిసిన అంశం..జగ్గారెడ్డి

## రాహుల్ గాంధీని ప్రధాని చెయ్యడమే మా లక్ష్యం
## జగ్గారెడ్డి కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్

**అన్వేషనేత్రం,హైదరాబాద్ జులై 19:**

కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఏఐసీసీ ఇచ్చిన మాట ప్రకారం మంత్రి పదవి ఇవ్వాల్సిందే..జగ్గారెడ్డిరాహుల్ గాంధీని ప్రధాని చెయ్యడమే మా లక్ష్యం...రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలంటే తెలంగాణలో ఎక్కువ సీట్లు గెలవాలి..రాజగోపాల్ రెడ్డి టీమ్‌గా పనిచేస్తే పార్టీకి మేలు జరుగుతుంది రాజగోపాల్ రెడ్డితో




సమావేశంలో తుంగతుర్తి అంశం ప్రధాన ఎజెండా కాదు తుంగతుర్తి స్థానిక వ్యవహారాల్లో తాము జోక్యం చేసుకోలేదని రాజగోపాల్ రెడ్డి చెప్పారు.స్థానిక కాంగ్రెస్ నాయకులే తుంగతుర్తి సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పారు.

ఉమ్మడి నల్గొండ జిల్లాలో రాజగోపాల్ రెడ్డి కీలక నాయకుడు,కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులతో రాజగోపాల్ రెడ్డికి బలమైన అనుబంధం ఉంది.తెలంగాణ ఉద్యమంలో రాజగోపాల్ రెడ్డి పోరాటం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా పలువురు ఎమ్మెల్యేలు,ఎంపీలకు ఆయన అండగా నిలిచారు.ఇప్పుడు జరిగిన సమావేశం లో ప్రధానంగా రాష్ట్ర రాజకీయాల పై మాట్లాడాము. జగ్గారెడ్డి,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నారు.


బాధితుడి కుటుంబానికి
భరోసానిచ్చిన ఎమ్మెల్యే
- కుందూరు జయవీర్ రెడ్డి
నేడు కొన్నాయిగూడెం గ్రామానికి
చెందిన గోగుల శివ నాగరాజు
తలసేమియా వ్యాధికి గురై తీవ్ర ఇబ్బంది
పడుతున్న విషయాన్ని గ్రహించి
వెంటనే 10000/-(పదివేల రూపాయలు)
ఆర్థిక సాయం చేసి వారికి వారి కుటుంబ
సభ్యులకు భరోసా కల్పించిన
గౌరవ స్థానిక శాసనసభ్యులు
శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు


NENAVATH BALU NAIK
MLA- DEVARAKONDA
Team Devaran Naik // Social Media
Peddishetti Mahendar//P.R.O


పంచాయతీ నిధుల
పంపిణీలో కొత్త విధానం
పంచాయతీ నిధుల నిర్వహణలో కీలక మార్పు
ఇకపై బ్యాంకులు, పోస్టాఫీసుల్లోనే నిధుల జమ
పంచాయతీరాజ్ చట్ట సవరణకు కేబినెట్ ఆమోదం
ఆర్థిక నిర్వహణ మరింత సులభతరం
BANK
INDIA POST
Gram Panchayat Office
చింతల నిర్మల రెడ్డి MA B.Ed
టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,మహిళా విభాగం Chintala Nirmala Reddy
All India Mahila Congress


యువతకు భరోసా..
భవిష్యత్తుకు ధీమా..
యువతకు అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాల కోసం
యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ
కార్పొరేట్ స్థాయి విద్య కోసం
ఇంటిగ్రేటెడ్, తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు
అధునాతన వసతులతో సరికొత్తగా
ఉస్మానియా ఆస్పత్రి
వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులతో
ద్వితీయ శ్రేణి నగరాలకు
పారిశ్రామిక కళ
Peddishetti Mahendar- P.R.O
నేనావత్ బాలు నాయక్ శాసనసభ్యులు,దేవరకొండ


మన కష్టాలన్నింటినీ దూరం చేసి,
మన జీవితాల్లో సంతోషాల
వెలుగులు నింపే ఆ కరుణాస్వరూపిణి
జగదాంబికా అమ్మవారి
దయ ఎల్లవేళలా అందరిపై ఉండాలని
కోరుకుంటూ...
గోల్కొండ బోనాల
పండుగ శుభాకాంక్షలు
జేరిపోతుల భరత్ నార్కట్‌పల్లి సర్పంచ్


"విజయం అంటే
సింహాసనం
ఎక్కడం కాదు...
ఎన్ని కష్టాలొచ్చినా
నమ్మిన ధర్మాన్ని
వదలకపోవడం"
అనుమాండ్ల
తిరుపతి రెడ్డి
వ్యవసాయ మార్కెట్ చైర్మన్
తొర్రూరు
వ్యవసాయ మార్కెట్
రైతే రాజు | రైతే దేశ సంపద | రైతు సంక్షేమమే మా లక్ష్యం


విద్యుత్ బిల్లుల భారం
తగ్గించిన మన ప్రజా ప్రభుత్వం
గృహ జ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్
53 లక్షలకు పైగా కుటుంబాలకు ప్రయోజనం
రూ.3,900 కోట్లకు పైగా భరించిన ప్రభుత్వం
10.97 కోట్ల జీరో విద్యుత్ బిల్లులు జారీ
షేక్ పర్వేజ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు


2029
89%
LOADING...
GAME CHANGER
POLITICAL LEADER
VISION
STRATEGY
SERVICE
For the People
"WE DON'T FOLLOW THE GAME, WE CHANGE IT.
★ ప్రజల విశ్వాసం • మా బాధ్యత ★
ప్రగతి దిశగా... 2029 లక్ష్యంగా
మీ తోడు... అభివృద్ధి బాటలో ముందుకు


శ్రీ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి గారు
ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్
SIR Awareness Program
Irshad Khan (Uppal Khan)
Senior Congress Leader
Beerappagadda Division